మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు

అమరజీవి గురించి వివరిస్తున్న గ్రంథాలయ పాలకుడు

ఉలవపాడు, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) : ఉలవపాడు మండల పరిధిలో ఉన్న గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలకు మహానుభావుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గురించి గ్రంథాలయ పాలకుడు దాసరి కోటేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. కోట్ల మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మద్రాస్ ప్రెసిడెంట్ రాష్ట్రంలో తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు చూసి తెలుగు వారి ఐక్యత కోసం పోరాడి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

కందుకూరులో ..

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి కోట్ల మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం కందుకూరులోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాస్ ప్రెసిడెంట్ రాష్ట్రంలో తెలుగువారు పడుతున్న ఇబ్బందులు చూసి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షచేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్కరణ దినంగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఆర్యవైశ్య నాయకులు తాతా లక్ష్మీనారాయణ, మురారిశెట్టి సుధీర్ కుమార్, గుర్రం అల్లూరయ్య, మురారిశెట్టి సుబ్బారావు, కొత్త వెంకటేశ్వర్లు, కోట వెంకట నరసింహం, కాకుమాని ప్రవీణ్, చీదెళ్ల పిచ్చయ్య, కొత్తూరి శ్రీనివాసులు, అమరా మాల్యాద్రి, ఇన్నమూరి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రమేంద్ర, ముచ్చు శ్రీను, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, ముచ్చు వేణు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల ఘన నివాళి ..

నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పోరాడిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు 42వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీనేతలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆమరణ నిరాహార దీక్షచేసిన గొప్ప మహానుభావుడు శ్రీపొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన త్యాగఫలమే నేడు తెలుగు జాతి అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వతంత్రాలని కొనియాడారు. అమరజీవి ఆశయాలు ముందుకు తీసుకువెళ్లి సమాజ అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు రావులకొల్లు బ్రహ్మానందం, గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు, షేక్ రహీం, కూరపాటి వెంకట్రామిరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ద్రోణాదుల చైతన్య, షేక్ రిజ్వాన్, జంగిలి ఇశ్రాయేలు, కొచ్చర్ల మాల్యాద్రి, శ్రీరామ కుమారస్వామి, ఎస్‌కే సుల్తాన్, కే.సుబ్బారావు, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ కలాం, జి.ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరులో ..

నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పొదలకూరు పంచాయతీ బస్టాండులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొదలకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధు ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్రాస్ ప్రెసిడెంట్ రాష్ట్రంలో తెలుగువారు పడుతున్న ఇబ్బందులు చూసి తెలుగువారి ఐక్యత కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాడారన్నారు.1952వ సంవత్సరంలో ఆమరణ నిరాహార దీక్షపూని పొట్టి శ్రీరాములు స్వర్గస్తులైనారని గత ప్రభుత్వాలు పొట్టిశ్రీరాములుని పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వర్ధంతిని అధికారికంగా ప్రకటించిందన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వైశ్య నాయకులు అమర్తలూరు చెంచయ్య, జొన్నలగడ్డ బ్రహ్మయ్య, ప్రసాద్, ఆకులూరు విజయ, మణి, తన్నీరు సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడ్లూరులో ..

నివాళులర్పిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు

మండల పరిషత్ కార్యాలయంలో చిరస్మరణీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేసి 58వ రోజున తుదిశ్వాస విడిచి అమరజీవిగా, చిరస్మరణీయులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరులో ..

ఆంధ్రుల ఆత్మగౌరవానికి నిదర్శనం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సి.భీమారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల

నివాళులర్పిస్తున్న భీమారెడ్డి, తదితరులు

ఐక్యత కోసం ప్రత్యేక రాష్ట్రం సాధనలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవులైనారన్నారు. జిల్లా అధ్యక్షుడు కోసూరు నారాయణ గౌడ్ మాట్లాడుతూ నేడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలంటే నేటి యువత కార్యసాధకుడు అమరజీవి పొట్టి పొట్టిశ్రీరాములను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన మన నెల్లూరు జిల్లా వాసి కావడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెనిశెట్టి శ్రీహరి, అన్నం సురేష్, మద్దిలేటి శరత్ బాబు, మహిళా అధ్యక్షురాలు వెల్లూరు నాగమణి, సురేంద్రబాబు, కృష్ణపాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో ..

నివాళులర్పిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని బుచ్చిరెడ్డిపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణలో పొట్టిశ్రీరాములు ప్రాణాలు అర్పించాడని ఆయన త్యాగాన్ని కొనియాడారు. ప్రతి ఒక్కరు పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. స్థానికంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా పలువురు అన్నదానాన్ని నిర్వహించారు.

సంగంలో ..

నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

సంగం జెడ్పీ హైస్కూల్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, విగ్రహానికి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్రం కొసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గునుపూడి గిరిబాబు, వేమా మల్లికార్జున రావు, రాజా, దుగ్గి అనీల్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ..

నివాళులర్పిస్తున్న ఎంపీఐ రాములు, తదితరులు

ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, వారి ఆశయాలను, సేవలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పొట్టిశ్రీరాములు 72వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ షేక్ సర్దార్, టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గౌస్ బాషా, గందళ్ల వేణు, సూరా భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నప రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.మాధవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.దుర్గా ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఆత్మకూరు ఎంవీఐ కార్యాలయంలో మోటార్ వెఫికల్ ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని సత్రం సెంటర్‌లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పొన్నూరు హజరత్తయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, మెంటా శ్రీనివాసులు, చంద్ర, రవిచంద్ర పాల్గొన్నారు.

డౌనీ హాలులో హిందీ గాన జయంతి

నెల్లూరు (కల్చరల్), డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ) : ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని పాటల రూపంలో అందించే మొట్టమొదటి హిందీ సంగీత్ ఉత్సవ ఘన జయంతి ఆదివారం నెల్లూరు వీఆర్సీ సెంటర్లోని బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్లో జరిగింది. తెలుగులో నిర్వహించే ఈ గాన జయంతి ప్రక్రియను ఏడాది తొలిసారిగా హిందీలో నిర్వహించారు. మీనా రజినీష్.. క్రిస్టోఫర్లు ఈ గాన జయంతికి సాహిత్యం అందించగా గుర్రం సుధాకర్ రావు,జమ్ముల జయకుమార్,జెన్నీ జోయల్ శ్యామ్‌లు స్వరకల్పన సంగీతాన్ని అందించారు. సంఘ కాపరి రెవరెండ్ కంది శామ్సన్ కుమార్ వాక్యోపదేశం చేసిన అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాయక బృందం మహేష్,కళ్యాణ్,అనిల్,జితేంద్ర.పల్వాన్ ,సింధు,సాత్విక్, సృష్టి విహారి, తదితరులతోపాటు సంఘ పెద్దలైన గంట జార్జ్ స్టీఫెన్ సన్.. నిర్మల సుధాకర్.. కృపారాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్ ఫినా) వారు అనేకసార్లు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సంబంధిత ఖాతాదారులచే గడువు మీరిన లేదా చెల్లించుటలో విఫలమైన లేదా మార్జిన్ మీరిన ఖాతాలకు (దిగువ తెల్పిన) చెందిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు నిర్ణయించినారు. శుక్రవారం 27-12-2024 ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల మధ్యన దిగువ పేర్కొన్న సంబంధిత శాఖల వద్ద వేలం నిర్వహించబడును. ఇది వేలం ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుంది.

NELLORE: 8612999145 FEDGL04100002975, 002985, 003015

ఒకవేళ ప్రదేశం లేదా తేదీలలో మార్పు ఉంటే, మా వెబ్‌సైట్ www.fedfina.com పై ప్రదర్శించబడును. పాల్గొనే బిడ్డర్లందరికీ వారిచే సమర్పించబడిన బిడ్డ యొక్క అంగీకారం లేదా తిరస్కారానికి సంబంధించి తదుపరి తెలియజేయడం జరుగుతుంది. వారి ఆభరణాలను విడుదల చేయదలచిన ఖాతాదారులు వారిచే ఆభరణములు తనఖా ఉంచిన బేస్ శాఖ వద్ద దర్శించగలరు. లేదా 26-12-2024న లేదా ఆలోపు పైన పేర్కొనబడిన నెంబర్ వద్ద సంప్రదించగలరు.

వేలం సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడును. ఏ కారణాలచేతనైనా ఇవ్వబడిన గడువు తేదీన వేలం పూర్తికానియెడల దానికి సంబంధించి వేలం మా వెబ్‌సైట్‌పై వివరాలు ప్రదర్శించిన తరువాత జిల్లా స్థాయి శాఖ వద్ద తదుపరి పని రోజులలో నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు.

నెల్లూరు: 16-12-2024

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత సంతకందారు

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క, దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన ఇంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారపు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512439	నాగేతు రాజేష్	తండ్రి వెంకటేశ్వర్లు	కొత్తపేట నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221	22-07-2024	659,607.61
2.	జూబ్లీహిల్స్	103942514019	నాగేతు రాజేష్	తండ్రి వెంకటేశ్వర్లు	కొత్తపేట నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221	27-11-2024	1,033,932.07

వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్